# RVM INSTITUTE OF MEDICAL SCIENCES AND RESERCH CENTER

## Department of Anatomy

## Report on 20th regional society of Anatomists meet

## 7th and 8th July 2023

**Vinai kumar 2020 batch** participated in **online poem writing competitions** and has won **special prize**

**Topic : Anatomy**



# శరీర నిర్మాణ శాస్త్రమా

ఈ ప్రపంచంలో ఎన్నో జీవాలు ఉన్నాయి. అందులో ఎన్ని మరణించినా ఎంతో కొంత ఉపయోగపడతాయి. మనిషి మరణిస్తే మాత్రం దేనికి ఉపయోగపడడు అలాంటి మనిషి మరణాన్ని గౌరవించి, మృతదేహాన్ని పక్కన పెట్టుకొని **cadaver is my first teacher** అని బోధించి ఈ శరీర నిర్మాణ శాస్త్రం.

అలాంటి ఈ శాస్త్రం యొక్క గొప్పతనాన్ని నా మాటల్లో నేను వివరిస్తాను. చెవులారా విని, మనసారా ఆనందించండి, ఆశీర్వదించండి

శరీర నిర్మాణ శాస్త్రమా ఓ.. శరీర  నిర్మాణ శాస్త్రమా..
వైద్య విద్యకు ఓనమాలై
వైద్య వృత్తికి వెన్నుముకవై
వైద్య విద్యార్థికి వెన్న ముద్దవై
వైద్య వ్యవస్థకు వాగ్భూషణమై

అంతరంగమున అద్భుతమును చూపించే నీ శాస్త్రం
అనంత కోటి వైద్య విద్యకు నీవు మూలాధారం
అంతు చిక్కని అంతులేని నీ అక్షర ప్రవాహం
అవయవాల ఆకారాల అంతరంగ నిర్మాణ నిలయం

రెండు వర్ణములతో తొనకిసలాడే జీవ కణజాల శాస్త్రం
సూక్ష్మములోనే మానవునికి మోక్షం అనే నీ అస్త్రం
మానవ నేత్రానికి కానరాణి కణములు ఎన్నో
సూక్ష్మ దర్శినితో చూపించే నీ నిర్మాణాలు మరెన్నో

అఖండ జీవబ్రహ్మాండమును వివరించే పిండశాస్త్రం
సృష్టికి ప్రతి సృష్టిని వివరించే నీ విన్యాసం
మాతృ గర్భమున పురుడు పోసుకున్న జీవానికై
మానవ నిర్మాణాన్ని వివరించే విఖ్యాతివై

ఎముకల, నరముల, అవయవాలతో అభ్యసించి
ప్రతి నిర్మాణమును నీలో చిత్రించి
మృతదేహాన్ని ఖండించి
ప్రతి నిర్మాణాన్ని నీవు వివరించి



మానవ మరణానికి సార్థకత చేసిన  ఘనత
మరణ మృతదేహమే మానవునికి నేర్పి నీ చరిత
మృతదేహాన్ని గురువుగా భావించే నీ సంప్రదాయం
ఓ శరీర నిర్మాణ శాస్త్రమా...
అందరు గౌరవించి నీకు వేసి ఈ అక్షర హారం

రచయిత: వినయ్ కుమార్
వైద్య విద్య మూడవ సంవత్సరం
ఆర్. వి. ఎం వైద్య కళాశాల

